بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ     نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ     وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡدِ

**Summary of Friday Sermon Hadhrat Khalifatul Masih V 15.12.2017 (TELUGU)**

## అల్లాహ్ తఆలా, అతని ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం మార్గములో గౌరవ అనుచరులు ఎటువంటి విశ్వసనీయతను ప్రదర్శించారనగా వారికి రజియల్లాహు అన్హుమ్ వరజూ అన్హు అను బిరుదు లభించెను

**అల్లాహ్ తఆలా రాజీ అగుట సామాన్య విషయము కాదు, ఇది నమ్మకము, ఆధ్యాత్మికత, దైవ ప్రసన్నత గొప్ప స్థాయి**

**అల్లాహ్ తఆలా దాసునితో రాజీ పడుట వాస్తవానికి దాసుని సంపూర్ణ విశ్వసనీయత, స్వచ్ఛత, గొప్ప పవిత్రత, పరిశుభ్రత, సంపూర్ణ విధేయతపై ఆధారపడియున్నది, అనుచరులు విజ్ఞానము, ఆరాధనలోని సమస్త దశలను ఛేధించినట్లు తెలియుచున్నది**

*హజ్రత్ అమీరుల్ ముఅమినీన్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ 15.12.2017 తేదీన మస్జిద్ బైతుల్ ఫుతూహ్, మార్డన్ లండన్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా సారాంశము*

తషహ్హుద్, తఅవ్వుజ్, సూర ఫాతిహా పఠనానంతరం హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఈ క్రింది సూక్తిని పఠించిరి.

وَالسّٰبِقُوۡنَ الۡاَوَّلُوۡنَ مِنَ الۡمُهٰجِرِيۡنَ وَالۡاَنۡصَارِ وَالَّذِيۡنَ اتَّبَعُوۡهُمۡ بِاِحۡسَانٍ ۙ رَّضِىَ اللّٰهُ عَنۡهُمۡ وَرَضُوۡا عَنۡهُ وَاَعَدَّ لَهُمۡ جَنّٰتٍ تَجۡرِىۡ تَحۡتَهَا الۡاَنۡهٰرُ خٰلِدِيۡنَ فِيۡهَاۤ اَبَدًا ‌ؕ ذٰ لِكَ الۡـفَوۡزُ الۡعَظِيۡمُ‏

అనగా ముహాజిర్ అన్సార్‌లలో ముందంజ వేయు మొదటి వారు సత్కర్మలు చేయుచు వారిని అనుసరించు వారితో అల్లాహ్ రాజీ పడెను. వారు అతనితో రాజీ పడిరి. వారి కొరకు అతడు పంటకాలువలు ప్రవహించు స్వర్గములను సిద్ధపరచి యున్నాడు. వారందులో శాశ్వతముగా నుందురు. చాలా గొప్ప విజయమిది. (అత్తౌబహ్:100)

ఈ సూక్తిలో ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అనుచరుల ప్రస్తావన గలదు. వీరు ముందంజవేయువారు. ఆధ్యాత్మికతలో అందరికంటే గొప్ప స్థాయిలో కలిగినవారు. తమ విశ్వాస ప్రామాణికములు, అల్లాహ్ తఆలా బోధన మేరకు ఆచరించువారిలో మిగతా వారందరిని వెనక్కి నెట్టివేసిరి. వీరు అందరికంటే ముందు విశ్వాసము ప్రకటించిరి. తరువాతి తరాల కొరకు తాము ఆదర్శముగా నిలిచిరి. తద్వారా ఇతరులు వారిని అనుసరించవచ్చును. కనుక ఇచట అల్లాహ్ తఆలా అనుచరులను తరువాత వచ్చే వారి కొరకు ఆదర్శముగా ప్రస్తావించెను. వారి విశ్వాస ప్రామాణికము, వారి కర్మలతో అల్లాహ్ తఆలా రాజీ పడెను. అల్లాహ్ తఆలా ప్రీతినే వారు తమ జీవిత లక్ష్యముగా చేసుకొనిరి. అన్ని స్థితులలో వారు అల్లాహ్ తఆలా కృతజ్ఞతగల దాసులలో చేరిరి. ఈ ఆదర్శములను పాటించినవారు, విశ్వాసము, విశ్వసనీయత, సత్కర్మలు పాటించినవారు అల్లాహ్ తఆలా వరములకు వారసులగుచుందురు. వారి అనుసరణను మార్గదర్శమునకు కారణముగా అల్లాహ్ తఆలా సూచించెను. ఒక హదీసులో ఇట్లు గలదు. హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లు ఉపదేశించినట్లు హజ్రత్ ఉమర్ రజియల్లాహు తఆలా అన్హు తెలిపిరి. నా అనుచరుల విభేదము గురించి నేను అల్లాహ్ తఆలాను అడిగియుంటిని. సువార్త వాణి ద్వారా అల్లాహ్ తఆలా నాకిట్లు తెలిపెను. ఓ ముహమ్మద్! నీ అనుచరుల స్థాయి నా వద్ద ఆకాశములో నున్న నక్షత్రముల వలె గలదు. అందులో కొన్ని మరికొన్నిటి కంటే ఎక్కువ ప్రకాశించుచున్నవి. కాని కాంతి ప్రతి ఒక్కరిలో గలదు. నీ

అనుచరులలో ఏ ఒక్కరిని ఎవరైనా అనుసరించినచో అతడు సన్మార్గము పొందును.

ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అనుచరులకు అల్లాహ్ తఆలా ఈ స్థాయి అందించెను. వారిలో ప్రతి ఒక్కరు మనకు ఆదర్శమే. అనుచరుల స్థాయి, స్థానము, అల్లాహ్ తఆలా వారితో ప్రసన్నమగు, వారు అల్లాహ్ తఆలాతో రాజీ పడుటను ప్రస్తావించుచు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ఇట్లనిరి. అల్లాహ్ తఆలా, అతని ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం మార్గములో గౌరవ అనుచరులు ఎటువంటి విశ్వసనీయతను ప్రదర్శించారనగా వారికి రజియల్లాహు అన్‌హుమ్ వరజూ అన్‌హు అను బిరుదు లభించెను. అనుచరులకు ఈ గొప్ప స్థాయి లభించెను. అనగా అల్లాహ్ తఆలా వారితో రాజీ పడెను. వారు అల్లాహ్ తఆలాతో రాజీ పడిరి. ఈ స్థాయి ప్రత్యేకతలు, విశిష్టతలను పదములలో చెప్పలేము. అల్లాహ్ తఆలా రాజీ అగుట సామాన్య విషయము కాదు, ఇది నమ్మకము, ఆధ్యాత్మికత, దైవ ప్రసన్నత గొప్ప స్థాయి. ఈ స్థాయికి చేరిన మానవుడు ఎటువంటి ఫిర్యాదు తన దేవునితో చేయలేదు. అల్లాహ్ తఆలా దాసునితో రాజీ పడుట వాస్తవానికి దాసుని సంపూర్ణ విశ్వసనీయత, స్వచ్ఛత, గొప్ప పవిత్రత, పరిశుభ్రత, సంపూర్ణ విధేయతపై ఆధారపడియున్నది, అనుచరులు విజ్ఞానము, ఆరాధనలోని సమస్త దశలను చేధించినట్లు తెలియుచున్నది.

అనుచరులు మన కొరకు ఆదర్శము. ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒక సందర్భమున తమ అనుచరుల స్థాయి, స్థానము గురించి తెలుపుచు ఇట్లనిరి. నా అనుచరుల గురించి అల్లాహ్ తఆలాతో భయపడగలరు. వారిని కించపరచకూడదు, బాధకు గురి చేయకూడదు. వారిని ప్రేమించినవాడు నన్ను ప్రేమించినవాడగును. వారిని ద్వేషించినవాడు నన్ను ద్వేషించినవాడగును. వారిని బాధకు గురిచేసినవాడు నన్ను బాధకు గురి చేయును. నన్ను బాధకు గేరిచేసినవాడు అల్లాహ్ తఆలాను బాధకు గురి చేయును. అల్లాహ్ తఆలాను బాధకు గురిచేసినవాడు, అతన్ని కోపమునకు గురి చేసినవాడు నిశ్చయముగా అల్లాహ్ ఆగ్రహానికి గురగునను విషయము విధితమే.

మరో చోట వారిట్లనిరి. నా అనుచరులను దూషించకుము. వారి చర్యలను విమర్శించకుము. ఎవరి హస్తములో నా ప్రాణమున్నదో అతని ప్రమాణముగా తెలుపుచున్నాను. మీరు ఉహద్ పర్వతమునకు సమానముగా బంగారము దానము చేసినను వారు ఒకటి లేదా సగము ఖర్చు చేసిన దానికి సమానంగా పుణ్యము మీకు లభించదు.

వీరు ఉన్నత స్థానము, స్థాయి కలిగిన వారు, మనకు ఆదర్శమూర్తులు. ఒకరికి వ్యతిరేకంగా మాట్లాడే బదులు లేదా ఒకరి గురించి దురాలోచన చేసే బదులు అల్లాహ్ తఆలా ప్రీతిని మనము పొందదలచినచో మనము వారిని అనుసరించవలెను. మనము ఊహించిన ప్రామాణికము ప్రకారము ఒకరి స్థాయిని ఆలోచించుటకు ప్రయత్నించుట సముచితము కాదు.

అనుచరుల స్థాయి, స్థానము గురించి మరింత అవగాహనను మనకు కల్పించుచు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ఇట్లనిరి. మన ప్రవక్త సంపూర్ణ మార్గదర్శకుల అనుచరులు అల్లాహ్ తఆలా, అతని ప్రవక్త కొరకు ఎటువంటి త్యాగములు చేసినారో న్యాయముగా చూడవలెను. వివిధ రకాల బాధలను భరించెను. ప్రాణాలు సమర్పించిరి. కాని సత్యము, విశ్వసనీయతను వీడలేదు. ఏ విషయము వారిని ఇంత త్యాగధనులుగా చేసెను! అది నిజమైన దైవ ప్రేమ ఉద్రేకమే. దాని కిరణములు వారి హృదయముపై పడెను. కనుక ఏ ప్రవక్తతో పోల్చబడినా వారు సల్లల్లాహు అలైహి వసల్లం పవిత్ర బోధన, తమ అనుచరులను ప్రపంచ ఐశ్వర్యము నుండి ద్వేషము కలిగించుట, ధైర్యముతో పాటు సత్యము కొరకు ప్రాణము సమర్పించుట వంటి ఉదాహరణ లభించదు. ఆంహజ్రత్

సల్లల్లాహు అలైహి వసల్లం అనుచరులలో పరస్పర ప్రేమానురాగమును రెండు వాక్యములలో తెలిపెను. పవిత్ర ఖుర్‌ఆన్‌లో وَاَلَّفَ بَيۡنَ قُلُوۡبِهِمۡ لَوۡ اَنۡفَقۡتَ مَا فِى الۡاَرۡضِ جَمِيۡعًا مَّاۤ اَلَّفۡتَ بَيۡنَ قُلُوۡبِهِمۡ అనగా అతడు వారి హృదయములను పరస్పరము బంధించెను. భూమియందున్న దంతయు ఖర్చు చేసినా కూడ నీవు వారి హృదయములను పరస్పరము బంధించలేకుంటివి. వారిట్లనిరి. ఇప్పుడు మరో జమాఅత్ మసీహ్ మౌవూద్‌ది ఏర్పడెను. తమలో అనుచరుల రంగును నింపుకొనెను. అనుచరుల పవిత్ర జమాఅత్ గురించి పవిత్ర ఖుర్‌ఆన్ నిండియున్నది. ఇట్లనిరి. మీరు అలాగే యున్నారా. అనుచరులను పూర్తిగా అనుసరించిన వారే మసీహ్ మౌవూద్ వెంట యుందురని అల్లాహ్ తఆలా తెలిపెను. తమ ధనము, తమ దేశమును సన్మార్గములో త్యాగము చేసినవారే అనుచరులు. హ|జ్రత్ సిద్దీఖ్ అక్బర్ సంఘటన చాలా సార్లు వినే యుందురు కావచ్చును. దైవమార్గములో ధనము సమర్పించాలని ఆదేశించినప్పుడు ఇంట్లో సామాగ్రిని మొత్తం తీసుకొని వచ్చిరి. గృహములో ఏమి వదిలి వచ్చినావని రసూలె కరీం సల్లల్లాహు అలైహి వసల్లం ప్రశ్నించినప్పుడు అల్లాహ్ అతని ప్రవక్తను వదిలివచ్చానని సమాధానమిచ్చిరి. వారిట్లనిరి. మక్కా ధనికుడై కూడ దుప్పటి కంపుకొనే స్థితికి చేరిరి. వారు దైవ మార్గములో అమరులైనారని భావించగలరు. ఖడ్గముల నీడలో స్వర్గమున్నదని వారి కొరకు వ్రాయబడెను. కాని మన కొరకు అంతటి కఠినత్వము లేదు. ఎందుకనగా **యజవుల్ హర్‌బ్** అనగా మహ్దీ కాలములో యుద్ధములు సంభవించవని వ్రాసి యున్నది. అనుచరుల జీవన శైలిని ప్రస్తావించుచు మరల వారిట్లనిరి. దైవ ప్రీతిని పొందిన ఆంహ|జ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అనుచరులు సుఖము, రుచికరమైన వంటలను ఆశించేవారై అవిశ్వాసులపై విజయము సాధించిరా? కేవలం సులభములను మాత్రమే కోరుకునేవారా? ఇందుకే అవిశ్వాసులపై విజయము పొందిరా? కానే కాదు. అనుచరులు రాత్రి ప్రార్థించేవారు, పగలు ఉపవాసముందుదు, ఆలోచన చింతనలో వారి రాత్రులు గడుచునని గత గ్రంధములలో కూడ వ్రాసి యున్నది.

హుజూరె అన్వర్ ఇట్లనిరి. ఆంహ|జ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం పవిత్ర శక్తి వలన అనుచరులలో ఎటువంటి ఆదర్శములు ఏర్పడినవో కొన్ని ఉదాహరణలను ప్రవేశపెట్టుతాను.

హ|జ్రత్ ఉమర్ రజియల్లాహు అన్‌హు నిరాడంబరత గురించి ఒక సంఘటన ఇట్లు గలదు. ఒక వ్యక్తి హ|జ్రత్ ఉమర్ రజియల్లాహు అన్‌హుతో ఇట్లనెను. మీరు హ|జ్రత్ అబూబకర్ కంటే ఉత్తములు. అందుకు హ|జ్రత్ ఉమర్ రజియల్లాహు అన్‌హు రోధించ సాగిరి. మరల ఇట్లనిరి. అల్లాహ్ ప్రమాణము! హ|జ్రత్ అబూబకర్ రజియల్లాహు అన్‌హు ఒక్క రాత్రి ఒక్క పగలు ఉమర్, అతని సంతాన పూర్తి జీవితము కంటే గొప్ప. ఆ రాత్రి పగలు గురించి నేను మీకు తెలుపనా? తెలుపగలరని ఆ వ్యక్తి అనెను. వారిట్లనిరి. వారి రాత్రి అనగా రసూలె కరీం సల్లల్లాహు అలైహి వసల్లం వలస వచ్చిన రాత్రి. హ|జ్రత్ అబూబకర్ రజియల్లాహు అన్‌హు వారికి సహకరించిరి. వారి పగలు అనగా రసూలె కరీం సల్లల్లాహు అలైహి వసల్లం మృతి చెందినది. అరబ్బులు నమాజ్, జకాత్‌ను నిరాకరించిరి. అప్పుడు వారు నా సలహాకు విరుద్ధముగా యుద్ధమును ప్రకటించిరి. అల్లాహ్ తఆలా ఇందులో వారికి సఫలము నొసంగి వారు సత్యముపై యుండిరని నిరూపించెను.

మరల ఆంహ|జ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మరో గొప్ప అనుచరులు హ|జ్రత్ ఉస్మాన్ రజియల్లాహు అన్‌హు మూడవ ఖలీఫాగా యుండిరి. హ|జ్రత్ ఆయిషా రజియల్లాహు అన్‌హా ఇట్లనిరి. హ|జ్రత్ ఉస్మాన్ రజియల్లాహు అన్‌హు అందరికంటే ఎక్కువ బంధుత్వమును నెరిపేవారు. అందరి కంటే ఎక్కువ అల్లాహ్ తఆలాతో భయపడేవారు. మస్జిద్ నబ్వీని పెంచే సమయము వచ్చినప్పుడు చుట్టు ప్రక్కనున్న గృహములన్నిటిని మస్జిద్‌లో చేర్చవలెనని ఆంహ|జ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అనిరి. ఇందుకు ఆయా గృహములను కొనుగోలు చేయవలసియుండెను. అప్పుడు

హ॥్రజత్ ఉస్మాన్ రజియల్లాహు అన్‌హు తక్షణమే వీటిని నేను కొనుగోలు చేస్తానని ముందుకు వచ్చిరి. ముస్లిములకు మంచినీటి ఇబ్బంది ఎదురయ్యెను. ఒక యూదుని బావి యుండెను. అక్కడి నుండి మంచినీరు తీసుకొనుటలో ఇబ్బందులు ఎదురగుచుండెను. ఆ యూదుడు అడిగినంత నగదు ఇచ్చి ఆ బావిని కొనుగోలు చేసి ముస్లిములకు మంచినీటి ఏర్పాట్లు చేసిరి.

ఇంకా హ॥్రజత్ అలీ రజియల్లాహు అన్‌హు గారుండిరి. హ॥్రజత్ అలీ రజియల్లాహు అన్‌హు సద్గుణములను తెలుపవలెనని అమీర్ ముఆవియ ఒకరితో అనిరి. అతడిట్లు తెలిపెను. దృఢ సంకల్పి. గొప్ప సాహసి, గట్టి శక్తిమంతుడు, తీర్పు అద్భుతం, న్యాయముగా తీర్మానించేవారు. వారి వద్ద నుండి విద్య చెలిమ ఉద్భవించును. వివేకము వారి నుండి వెలువడును. ప్రపంచము, దాని ఐశ్వర్యముతో భయపడేవారు. రాత్రి అల్లాహ్‌ను స్మరించుటను కోరుకునేవారు. చాలా రోధించేవారు. సుదీర్ఘముగా ఆలోచించేవారు. వారు మాలో మా వలె సాధారణ జీవితం గడిపేవారు. అల్లాహ్ ప్రమాణము! మేము వారి పట్ల ప్రేమ, సాన్నిహిత్యము కలిగియున్నను వారి వైభవము వలన మాట్లాడేందుకు భయపడేవారము. వారు ధార్మికులను గౌరవించేవారు. నిరుపేదలకు తమ వద్ద వారు స్థానము కల్పించేవారు. శక్తిమంతున్ని తన నిరాధార అభిప్రాయములో సఫలము ఆశించే అవకాశమిచ్చేవారు కాదు. అమీర్ ముఆవియ నీవు నిజమే చెప్పినావని చెప్పి రోధించసాగిరి.

హ॥్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనిరి. ఆంహ॥్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం, అనుచరుల కాలమును చూచినచో ఒక పాత్రకు మెరుపులు దిద్దిన తరువాత ఎలా అగునో అలాగే వారు చాలా సాధారణముగా యుండేవారని తెలియును. అలాగే వారి హృదయములు దైవ వాక్కుల కాంతులో ప్రకాశవంతమై, తుచ్ఛ మలిన తుప్పు నుండి శుభ్రమయ్యెను. قَدْ اَفْلَحَ مَنْ تَزَكّٰى కు అనుగుణంగా మారిరి. వారిట్లనిరి. మానవుడు ఇలా పవిత్రమైనచో, తమను తాము మెరుపులు దిద్దిన పాత్ర వలె చేసుకున్నచో అల్లాహ్ తఆలా కానుకల ఆహారము అతని హృదయములో వేయబడును. కాని నేడు قَدْ اَفْلَحَ مَنْ تَزَكّٰى అనుగుణంగా మారినవారెందరున్నారు.

మనము మనలను సంస్కరించుకొనుటకు ప్రయత్నించవలెను. తమ పాత్రలను శుభ్రము చేసుకోవలెను. హ॥్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను విశ్వసించినప్పుడు, ఆంహ॥్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం నిజమైన ప్రేమికున్ని ఈ కాలములో నమ్మినప్పుడు హ॥్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఉపదేశించిన ఈ విషయములన్నిటిని ఆచరించుటకు కూడ ప్రయత్నించవలెను. అప్పుడే మనము నిజమైన ముస్లిములమగుదుము. అల్లాహ్ తఆలా మనందరిని ఇందుకు అనుగ్రహించుగాక! (ఆమీన్)

☆☆☆

*(Summary: Office Nashr-o-Isha'at, Translation: Telugu Desk)*

BOOK POST (PRINTED MATTER)

To,

.......................................................................

.......................................................................

.......................................................................